


బ్రిటిష్ రాజసింహాసనంకింద ఉండే రాతిపలకను ఎవరో ఎత్తుకునిపోయి నారు. దానిని స్కాట్లండ్ జాతీయవాదులు ఎత్తుకునిపోయి ఉంటారనీ, దానికి చాలా మహత్యం ఉన్నట్లు వాళ్ళు నమ్ముతారనీ కొందరు ఇంగ్లీష్‌వాళ్లు ఆరోపించారు. దానిని తాము ఎత్తుకుని పోలేదనీ, తమ దేశానికి చెందిన ఆవస్తువును ఎత్తుకుని పోవటానికి తాము వెనకాడేది లేదనీ స్కాచ్ ప్రజలు కొందరు జవాబిచ్చారు. కాని అది మాత్రం ఇంకా దొరకలేదు.

ఈవిషయంమీద ఏమయినా రాస్తే బాగా ఉంటుందే అనుకుంటూ విశ్వరూపం విలేఖరి మేను వాలుస్తాడు.

*       *       *       *

(అకస్మాత్తుగా విలేఖరికి ఏదోవింత భవనం కనిపిస్తుంది. పరకాయించి చూడగా అదొక పెద్ద సభామందిరంగా ఉంటుంది. దానికి ఒక పక్కన ఒక పెద్ద సింహాసనం, దానికింద మెట్లమీద ఒక రాజవేషధారి కూర్చుని ఉంటారు. సింహాసనానికి బిగించబడ్డ రెండు వరసల బొమ్మల్లో కొన్ని కనిపించటం లేదు)

రాజవేషధారి (తలెత్తి) :—ఎవరది అనుమతి లేకుండ వచ్చారే! ఎవగురా అక్కడ!

విలే : దయచేసి మీరెవరో ముందు చెప్తారా ?

రాజు (ఆశ్చర్యంతో):—మేమెవరమో తెలియదూ ?

విలే : క్షమించండి, మీదర్శనం దొరకటం నాకూ వింతగానే ఉన్నది. ఒక్కసారికళ్లు తెరిచేటప్పటికి మీరుకనిపించారు

రాజు : (కొంచం ఆలోచించి, పకాలున నవ్వాడు)

విలే : ఏమిటి స్వామీ?

రాజ : మీరు ఇక్కడికి రావటంకొత్త. అందుకని నన్ను తెలుసుకోలేక పోయినారు. మమ్మల్ని భోజమహారాజు అని పిలుస్తారు.

విలే : అయిన నిచ్చట దిగాలుపడి కూర్చుంటిరేల— అయ్యయ్యో! ఎప్పుడూ లేని ఈ కవిత్వం నాకు పట్టుకున్నదేమండీ.

భోజ : భోజరాజు ముఖంచూస్తే-

విలే : కవిత్వమేనా ? కవిత్వప్రాప్తి-

భోజ : (చిరునవ్వుతో) అయితే మీరు అటులిరిగి కూర్చుని మాట్లాడండి - మీరు విక్రమార్క చక్రవర్తినిగురించి విన్నారా?

విలే : భట్టీ విక్రమార్కులకథలు చదివానండీ.

భోజ : సింహాసన ద్వాత్రింశిక చదవలేదూ?

విలే : ఆ భాగ్యంపట్టలేదు.

భోజ : అయితే వినండి. విక్రమార్క మహారాజు మహాధర్మపరుడు. కాలక్రమేణా ఆయన సింహాసనం- ఇదుగో ఇదే- భూమిలో కప్పబడి పోయింది. పైదిబ్బమీద కూర్చున్నాసరే- సింహాసనం మహాత్తువల్ల- ఎట్లాంటివాళ్ల నోట్లోనయినా ధర్మమే పలికేది.

విలే : అట్లాగా?

భోజ : మారాజ్యంలో గొడ్లుకాచుకునే కుర్రాడొకడు, ఈ విధంగా దిబ్బమీద కూర్చునేటప్పటికి, ఎక్కడలేని తెలివితేటలూ పుట్టుకొచ్చినయ్. అదివిని, ఆదిబ్బ తవ్వించి సింహాసనాన్ని సంపాదించాను.

విలే : అయితే మీరు ధర్మాన్ని అదనంగా తెచ్చుకోవలసి వచ్చిందన్నమాట.

భోజ : ఏదయినా అనుకోవయ్యా! స్వతహాగా లేకపోతే ఇతరత్రానయినా సంపాదించాలిగదా.

విలే : అవునులెండి.

భోజ : సింహాసనం మీదకూర్చుందామని ప్రయత్నించాను. ఇంతలోకి వీటి ఇల్లు బంగారంగానూ, ఈబొమ్మలు అడ్డుపడ్డవి.

విలే : అదేమిటండోయ్ ?

భోజ : ఏముందీ? సింహాసనం ఎక్కబోయే సమయానికి ఒక్కొక్క బొమ్మరానూ, నువ్వు విక్రమార్కుడిలో నూరోవంతుకూడా లేవు అని ఒక కథ చెప్పనూ, తుర్రున ఎగిరిపోనూ.

విలే : వాటిని నెట్టేసి ఎక్కకపోయి నారా ?

భోజ : అదీ చేశాను. ఏముంది ? అన్ని బొమ్మలూ కలిసి యావత్తు సింహాసనాన్నే ఎత్తుకుని పోవాలని ప్రయత్నించినయ్. అప్పుడు వాటి కాళ్లావేళ్లా పడి, ఆపి, విక్రమార్కుడితో సమానం కావాలని ప్రయత్నించాను. ఇంతలో మాకు మీలోకంతో ఋణం తీరింది. - ప్చ్ - చిట్టచివరకు విక్రమార్కుడి సింహాసనం ఎక్కనే లేకపోయినాను.

విలే : (బిగ్గరిగా నవ్వాడు)

భోజ : ఏమిటయ్యా, వేళాకోళం.

విలే : కోపమెందుకు బాబూ! అంత గొప్ప పండితులకు మీకు కూడా ఈ చాదస్తం ఏమిటి ?

భోజ: చాదస్తం ఏమిటి?

విలే: విక్రమార్కుడి సింహాసనం, ఎక్కితే ఆయన తెలివి తేటలు వస్తాయని అనుకోటం.

భోజ: హహ్హహ్హ! అది చాదస్తం అనే వాడివి నువ్వెంత చాదస్తుడివో? మా వేమన్న చెప్పలేదూ, 'స్థాన బలిమికాని తన బలిమి కాదయా' అని.

విలే: అసలు—

భోజ: మీకు ఇట్లా చెపితే లాభం లేదు. అట్టే చూస్తూ ఉండండి... హ్రాంహ్రీం... ఫట్!

(పాటపాడుతూ ఒకవ్యక్తి ప్రవేశిస్తాడు. ఆయన ఖాకీ చాలసార్లు మాసినట్లు విదేశబరికి తోస్తుంది.)

వ్యక్తి:—

మంత్రి తన ఆఫీసు
మందిరము వెడలెన్ ॥
భోజరాజే ఇపుడు
పిలువనంపాడని ॥మం॥
శాఖహీనపు మంత్రికే
బల్ శాఖలన్నీ మోపులయ్యె....

భోజ: శాఖహీనామాత్యులు ఇట్లారండి!

మంత్రి: నమస్కారం భోజరాజు గారూ! భోజనం అయిందా!

భోజ: ఆహా! మీదయవల్ల! ఇదుగో మంత్రిగారూ! మనస్నేహితుడికి ఈసింహాసనం విషయంలో సందేహంఏర్పడెది, మీరు కొంచం—

విలే: బాబూ! ఇటుతిరిగి కూర్చోండి, ఇప్పుడు చెప్పండి.

మంత్రి: ఇదుగో బాబూ! ఈ ప్రపంచంలో మనంముందు ఒకస్థానంలోకి ప్రవేశిస్తే, తరవాతదానిని స్థిరపరుచుకోవచ్చునని అంగీకరిస్తావా?

విలే: కొంతవరకూ నిజమేనని అంగీకరిస్తాను.

మంత్రి: ముందు ఒకచోటజేరితే, అక్కడి నుంచిపైకి ఎగబాకవచ్చును. కింది కొమ్మమీద నుంచి పైకొమ్మ మీదకు వెళ్ళటం సులభంకదూ, మూడిదూరే సందుంటే దబ్బనం ఎక్కించాలి.

విలే: ఆచరణలో అది వీలవుతుందా?

మంత్రి: నన్ను చూడండి. మొదట నేను పార్టీలో ముఠాలు కట్టటం మొదలు పెట్టాను. నాయకుల బెదిరింపుల్ని లక్ష్య పెట్టలేదు. కాబినెట్ సభ్యులు నన్ను మొదట్లో తోసి రాజన్నట్లు చూశారుకాని, తరవాత తట్టుకోలేక పోయినారు. పార్లమెంటరీ సెక్రటరీగానో, స్టేట్‌మంత్రిగానో చేస్తామన్నారు. నేను ఒప్పుకోలేదు. ఉహుఁ! నేనువినలేదు. మళ్ళీ కాబినెట్‌ని మార్చేటప్పుడు ఒక శాఖ ఇస్తామన్నారు. అప్పుడు ఉడుకవ్ అన్నాను.

విలే: ముత్తంమీద చాలా గట్టివాళ్ళే నండీ!

మంత్రి: అవును. ఆతరవాత మనల్ని కాబినెట్‌లో చేర్చుకోక పోతే లాభం కనిపించలేదు. చివరకు పోర్ట్ ఫోలియోలేని మంత్రిగా చేశారు.

విలే: అందులో లాభం ఏమున్నది?

మంత్రి: కావలసినంత ఉన్నది. శాఖ ఉన్న మంత్రికి ఒక్క శాఖే ఉంటుంది. శాఖలేని మంత్రి అన్నిశాఖల్లోనూ వేలు పెట్టొచ్చు. తిమ్మిని బ్రహ్మి, బ్రహ్మిని తిమ్మిచేయొచ్చు- నేను హోంమంత్రిని కూడా కాబోతున్నాను. ఒక్కసారి కాబినెట్ లోకి జొరబడితేచాలు. తరవాత తతెరిగం చాల సులభం. ముఖ్యంగా మనబోటి వాళ్ళకు మహాసులభం.

విలే: మీరు చెప్పిందికొంత సబబుగా ఉన్నదికాని నమ్మకం కలగటం లేదు.

భోజ: అయితే ఇప్పుడు చూడండి.

(దృశ్యం మారుతుంది. గగలాం, గగలాం అని గజ్జల కాళ్ళు చిందులు తొక్కుతున్న మోత. మిలిటరీ యూనిఫారంలో జనరల్ మెకార్థర్, అతని వెనకాల గెంతుతూ ఫులా చాంగ్ కైషేక్, సింగ్మన్‌రీ వస్తారు.)

మెకార్థర్:-వచ్చినాడయా,
గడబిడరాయుడు
డగ్ డగ్ డగ్ లస్
మెకార్థరాయుడు
భగ్ భగ్ భగ్ భగ్ బాంబులు పేలగ.
ఘా, మా, పూ, జూ అపరమికాడో
డగ్ డగ్ డగ్ లస్ మెకార్థర్ రాయుడు

చాంగ్:—చాంగ్ కైషేకును
డింగ్ డాంగ్ డింగ్ డాంగ్

సింగ్మన్: సింగ్మన్ రీనీ
కుమో మోరో, కుమో మోరో

విలే: ఎవరు మెకార్థర్? తెలుగునాటక ఫక్కిలో వొస్తున్నారేం?

మెకా: తెలుగదేలయన్న
దేశంబు తెలుగేను,
నీవు తెలంగీవి, నేనుఫరంగీని.

చాంగ్: మీరు ఫిరంగీనిచేస్తారు.

సింగ్మన్: మాకు ఫిరంగిని ఇస్తారు.

చాంగ్ & సింగ్మ:
టాగెట్ బొమ్మలు తెస్తాము.
ఊళ్ళకు ఊళ్ళూడ్చేస్తాము
పడమటి పల్లకిమోస్తాము.
డాలర్‌లను మింగేస్తాము.

విలే: మీరు దారితప్పి వచ్చినట్లున్నారు. మా తెలంగీలకు మీ ఫిరంగీలవసరంలేదు.


మెకా: ఫిరంగీ లమ్మటానికి రాలేదయ్యా తెలంగీ! సందేహం తీర్చటానికి వచ్చాను.

వినవయ్యా చెపుతాను
వీనుల విందూగ ॥విన॥
జపానుకే నను పంపిస్తే
నేమికాడోనయి కూర్చున్నాన్,

చాంగ్: } మికాడో అయి కూర్చు
సింగ్మ: } న్నార్.

మెకా: నాకు మరొక్కరి తాఖీదా? సుప్రీం కమాండ్ నా హోదా

చాంగ్: }
సింగ్మ: } వారికొకరి తాఖీదా!



మెకా : యుద్ధం లేనిది కష్టం ఉందు ఏమిటి?

పబ్బంగడవని హోదా దేనికి?

డబ్బులుకురవని రాజ్యం ఏమిటి?

చాంగ్ :
సింగ్మ : } డబ్బులుకురవని రాజ్యం ఏమిటి?

మెకా : డబ్బులు పోసే ఎద్దులకుంపుకి ఎర్రగుడ్డలం టేనె హడల్!

చాంగ్ :
సింగ్మ : } ఎర్రగుడ్డలం టే నెహడల్

మెకా : ఎర్రగుడ్డనూ ఎదుటగ చూపితె గలగలరాలును డాలర్స్

చాంగ్ :
సింగ్మ : } జలజలరాలును డాలర్స్

మెకా : కనబడ్డవాడిని కాల్చేస్తాన్

ఎర్రరంగు నీ పులిమేస్తాన్

ఎర్రవాడి తలకాయ ఒకటికీ

వైట్ మార్కెట్లో వెయ్యివరాల్

చాంగ్ :
సింగ్మ : } ఎర్రవాడి తలకాయ ఒకటికీ వైట్‌మార్కెట్లో వెయ్యివరాల్.

మెకా : ఏడుకోట్ల ఎర్రభూతాలను పేర్చి కూర్చి మాడ్చేశాన్.

చాంగ్ : ఏడులక్షల ఎర్రదయ్యాలను తీసి తన్నితగిలేశాన్

సింగ్మన్ : ఎనభైవేల ఎర్ర పిశాచాలకు పిశాచలోకం చూపించాన్.

మెకా : సుప్రీంకమాండు ఢంకా దెబ్బకు వడవడవణికెను వాషింగ్టన్.

చాంగ్ :
సింగ్మన్ : } గజగజవణికెను యూ. యన్. ఓ.

మెకా : ఈ విధంగా నన్ను తీసుకెళ్లి సుప్రీంకమాండ్ స్థానంలోకి తీసుకునివెళ్లేటప్పటికి, నాపదవిని సార్థకం చేస్తూ,

ఏకేమేకయినాన్

మెకార్థర్ ఏకేమేకయినాన్.

(గగలాం, గగలాం అని గజ్జలమోత చేసుకుంటూ వాళ్లువెళ్లిపోతుంటారు)

విలే : ఇదిగో జనరల్! జనరల్! ఇంతకీ—

ఎవరిదోగొంతు : ఎవరది పిలుస్తున్నాది?

(జనరల్ 'ఐక్' ఐసన్‌హోవర్ ప్రవేశిస్తాడు. బ్రిటిష్‌ప్రధాని అట్లీ, ఫ్రెంచి ప్రధాని ప్లవాన్ అతడి వెనుకాల హంగు చేస్తూ ప్రవేశిస్తారు.

ఐసన్ : ఐకూ వెధాలె యూరప్‌కూ

అణుస్తేరుపు లెథరగ

ఐకూ వెధాలె యూరపుకూ—

ఐకువెథలె అణుస్తేరుపులథతగ.

కుడి ఎడమల అట్లీ ప్లవాన్‌లూ అంతరిక్షమున హిట్లర్, ముస్సోలీనీ ఆడిపాడగా, అడుగులో త్తగా త్రాలు వల్లగా—

అట్లీ :
ప్లవాన్ : } ఐకూ వెధాలె యూరపుకూ

(అట్లీప్లవాన్ ఐసన్ హోవర్‌కి ఎదురుగా నిలబడుతారు)

అట్లీ : చైనాలో మీకు కూరుకుపోతే ఇక్కడ మాపని హుళక్కి

ప్లవాన్ : ఇప్పుడే మాపని గుటుక్కు.

అట్లీ : అసలు శత్రువూ రష్యావాడే. తొందరమీకది వద్దు.

ప్లవాన్ : దెబ్బలు మాకవికద్దు.

విలే : క్షమించాలి. ఇంతకూ మీ రసేది ఏమిటి?

అట్లీ : బాంబు ఫిరంగుల తయారితో మా వ్యాపారం భల్ బాగు పడ్డది.

ప్లవాన్ వ్యాపారంభల్ బాగుపడ్డది.

అట్లీ : డాలర్ వ్యాపారంలో తొర్రలు అన్నీ పూడుకుపోయినవి.

ప్లవాన్ : చాలా పూడుకుపోయినవి.

అట్లీ : తూర్పున యుద్ధంవస్తేనా? మా మలయా మాయం కాలీ

ప్లవాన్ : ఇండో చైనా అసలే ఖాళీ

విలే : అందుకని?

అట్లీ : తూర్పువైపునా యుద్ధం వస్తూ పడమటివైపున రావాలి.

పడమటివైపున రావాలంటే స్పెషల్ ఉద్యోగి ఉండాలి.

ప్లవాన్ : సుప్రీంకమాండ్ రావాలి.

అట్లీ : అందుకోసమే ట్రూమన్‌గారూ పంపిన వీరులు ఐసన్ హోవర్

ప్లవాన్ : వచ్చిన వీరులు ఐసన్ హోవర్.

ఐసన్ : ఐసన్‌హోవర్ దెబ్బ ఏమిటో

కెనట్లింపుతానె చెప్పన్

మెకార్థరాయుడు, హడావుడేకాని

ప్రయోజనం పూజ్యం

చైనాసైనిక వెల్లువలోపల

తికమకలాడు మెకార్థర్.

అట్లీ : గిలగిలలాడు మెకార్థర్

ప్లవాన్ : బెకబెకలాడు మెకార్థర్

ఐసన్ : రష్యావిప్లవ వాహినికడ్డం నిలగలడు ఈ ఐసన్‌హోవర్

అట్లీ : నిలవవచ్చు మా మాంట్‌గోమరీ.

ప్లవా : నిలబడతాడా కార్పెంతీర్!

విలే : ఇందాక మెకార్థర్‌ని అడగబోతుండగా దూసుకుని వెళ్లాడు. మీరయినా చెప్పండి, మీకు అసలు అధికారులెవరు?

ఐసన్ : మా రాజులు వ్యాపారస్థులు

మా ప్రభువులు వ్యాపారస్థులు

అధికారులు వ్యాపారస్థులు.

మా గురువులు వ్యాపారస్థులు.

విలే : వారుఉండేదెక్కడ?

ఐసన్ : అట్లాంటిక్ పడమటితీరంలో ఉన్నది న్యూయార్క్ పట్నం.

అట్లీ :
ప్లవాన్ : } పేరుగన్నదాపట్నం.

ఐసన్ : ఆకాశంఅంటే మేడలు

పాతాళం చూపేగోతులు

భూతాలన్ మించే శక్తులు

గోతాలకునిండా డబ్బులు.

అట్లీ :
ప్లవాన్ : } గోతాలకు నిండా డబ్బులా!

ఐసన్ : అంకెలు తప్పవు ఎక్కడైతే న్యూయార్క్ పట్న పువీధులకు.

అట్లీ :
ప్లవాన్ : } అహా! న్యూయార్క్ పట్న పువీధులకు.

ఐసన్ : కాని—

పేరున్నది ఒక పెద్దవీధికీ

వాల్‌స్ట్రీట్ అన్నది ఆపేరు.

అట్లీ : మాకు ఉన్నది లంబార్డ్‌స్ట్రీట్.

ప్లవాన్ : మా వీధే మిటో నే మరిచిపోయినా

ఐసన్ : వాల్‌స్ట్రీట్ కబంధులకు అరవై వేల ఫాక్టరీలు

ఆటంబాంబులు, నపాంబాంబులు

మారణ హోమపు మర ఫిరంగులు

అర నిమిషంలో నే తయార్.

అట్లీ :
ప్లవాన్ : } గుట్టలుగుట్టలు తయార్!

ఐసన్ : ఫాక్టరీలకు సరుకు

చాకిరికి కూలీలు

అమ్మటానికి మార్కెట్

మూలగటానికి డబ్బు

మాకబంధులకు కావాలి

అట్లీ :
ప్లవాన్ : } తప్పకుండ కావాలి.

విలే : అవెట్లా లభిస్తవి?

గ్యారంటీ చికిత్స

వీర్యవృద్ధి బలం కల్గించి, నపుంసకత్వం పోగొట్టుటకు 45 సం॥ల జగత్ప్రఖ్యాతి చెందిన సంస్థ.

డాక్టర్ రత్నం సన్స్

మలక్‌పేటబిల్డింగ్స్, హైద్రాబాదు.

ఐసన్ :
అట్లీ :
ప్లవాన్ :
} యుద్ధం యుద్ధం యుద్ధం
యుద్ధం ప్రపంచయుద్ధం
మరణహోమం.

ఐసన్ : ఇజ్రేల్ మీదికి అరబ్ దండ్లు కాశ్మీర్ మీదకు ఫౌజ్ - ఇ - పాక్ సూయజ్ మీదికి ఇంగ్లీష్ సేనలు

ఇండోచైనలో ఫౌజ్ - ఇ - ఫరాస్
మలయామీదికి గూర్ఖాగుంపులు
కొరియామీదికి మిత్రమండలి

చైనామీదికి జపాన్ దొంగలు
మీదికి జర్మన్ వీరులు
నవాగినీపై శ్వేతజాతులు
ఎగిరి దూకారు.

అట్లీ : దూకుతున్నారు.
ప్లవాన్ : దూకనున్నారు.
ఐసన్ : ఇది అంతా కబంధతంత్రం
అట్లీ : ...............లీల.
ప్లవాన్ : ............మాయ.

ఐసన్ : వ్యక్తిగత స్వాతంత్ర్యరక్షణకు చాంగ్ కై, సింగ్మన్, ఫ్రాంకో, టిటోల నే మహావీర ప్రతిష్ఠాపనం

కమ్యూనిస్టు ప్రతిఘటనోద్యమ
మహోచార్య పిరుద ప్రదానం
మహోకబంధుల మహద్విలాసం

ఐసన్ :
అట్లీ :
ప్లవాన్ :
} యుద్ధం యుద్ధం యుద్ధ,
'యుద్ధం'

(అంతా వెళ్ళిపోతారు)

భోజ : ఈ తపోవనమన దేశపు సరుకును చూండి.

(ఒక పోలీసు ప్రవేశిస్తాడు. ఒక చేతిలో చిన్న పుస్తకం. రెండో చేతిలో లాఠీ)

పోలీసు : కనిస్టేబునండీ నేను
కనిస్టేబునండీ
కునిష్టి జీతపు కనిస్టేబును
ఎదటివాడి కష్టాలు ,ఎరగని అధికారులకూ దిష్టి బొమ్మను.

విశే : మీకథ ఏమిటిబాబూ?

పోలీసు : నేలాగితే మాడొక్కాడదు
పారాతప్పితే మాబతుకేమిటి
డయిరీ నింపితేమాకుడబ్బులు.
పూరానిండదో ! మా కుదొబ్బులు.

విశే : ఏమిటి. ఆడయిరీ?

పోలీసు : మేము కొన్ని కేసుల్ని ఎప్పుడూ పట్టుకుంటూ ఉండాలి. లేకపోతే ప్రమోషన్ ఉండదు. బ్లాక్ మార్కులు కూడా వేస్తారు. ఒక డయరీని వ్రాస్తూ కనీసం రోజుకి అరడజన్ కేసుల్ని ఇరికించాలి.

విశే : నేరాలు జరక్కపోతేనో ?

పోలీ : ఎందుకు జరగవ్ బాబూ !అధికారులే దారిచూపుతుంటే, నేరాలకు కొదవా ? అయితే గొప్పవాళ్ల నేరాలను పట్టుకోటానికి దమ్ములుండవు అందుకని బక్కవాళ్లని ఇరికిస్తాం.

విశే : ఏంచేస్తా రేమిటి ?

పోలీ : నేరాలు జరుగుతూఉంటే పొంచుండి చూసి, జరగనిచ్చి తరవాత పట్టుకుంటాం.

విశే : ఇదా మీరు చేసేది, నేరంజరక్కుండా ఆపాలికాని ?

పోలీ : ప్రివెంటివ్ డిటెన్షన్ వద్దని
మీరే అంటారుగా ? మీ బంగారం మంచిదే అయితే పోలీసులు ఎందుకుమీకు.

విశే : లేకపోతే మీ ఇష్టమే నంటారు?

పోలీ : కాకపోతే మరి చేసేదిమిటి
నేరస్థులనూ పట్టుకోవలె
లేకపోతె మరిగిట్టిపోవలె
అందుకోసమే మాదొక పద్ధతి
నేరాలే జరిగేట్లు చేస్తాం
పక్కన నిలబడి అన్నీ చూస్తాం
బర బర డయరీలో వింపేస్తాం
జర జర లాకప్‌లో తూలేస్తాం.
కోర్టులకీ పని ఉండాలి ?
మాకు ప్రమోషన్ అక్కర్లా ?

(లాఠీ జళిపిస్తూ వెళ్లిపోతాడు)

భోజ : ఇంకొక్కరిని చూద్దురుగాని.

(సూట్, బూట్ ధరించి ఒక వ్యక్తి ప్రవేశిస్తాడు.)

కార్య : యస్ ! నో ! ఆల్ రైట్ ! యువరానర్ !

మై మాస్టర్స్ వాయిస్ యువరానర్ !
మీరు చెప్పేదే రైట్ యువరానర్ !
మీతప్పే ఉండదు యువరానర్ !

విశే : మీరేం చేస్తూఉంటారు ?

కార్య : శాఖలేని మంత్రిగారికి ప్రత్యేక కార్యదర్శిని. మంత్రిగారికి ఏదోపని కల్పిస్తూ ఉంటాను.

విశే : దాని అవసరం ఏమిటి ?

కార్య : మంత్రిగారి కీర్తి
దిశదిశలకే పాకుతుంది.
మంత్రిగారి ఓర్పు
సామెతల్లో ఎక్కుతుంది
మంత్రిగారి జోరు
పేపర్లను నింపుతుంది
మంత్రిగారి పేరు
పదిళోళ్లలో నానుతుంది.
మంత్రిగారి పదవి
పైమెట్టుకి పోతుంది.

విశే : ఒక ఉదాహరణ ఇవ్వండి.

కార్య : ఊళ్ల పేర్లను గురించి అంటే దిద్దుతాం
ఆఫీసుల్ని ఢిల్లీనుంచి దేవగిరికిమారుస్తాం
గుబులు తీరిగితే మళ్లీ వాటిని
ఢిల్లీకే బదలాయిస్తాం
ఇసుకలోంచి తైలాన్ని
పాలలోంచి గడ్డిని
ఊకపేని తాడుని
చెయ్యాలని సూచిస్తాం
విచారణ సంఘాలంటే చాలు
ఊపిరి పోస్తూఉంటాం

(కార్యదర్శి వెళ్ళిపోతాడు)

విశే : అబ్బ ఎంత పితలాటకం. ఒక మనిషిని ఒక పదవిలో నిలబెడితే పొంగాడూ తప్ప దన్నమాట. అల్లుడా అని పిలిస్తే కూలిపోయిన తాటిచెట్టు చటుక్కున నిలబడుతుందంటారు ఇందుకనే కామాలు.

(భోజరాజు వైపుతిరిగి)

భోజరాజుగారూ దూరండీ మొప్పులందుకోండీ

భోజ : నే చెప్పినదానికి ఒప్పుకుంటారా ?

విశే : పోనీ లేదండీ మరి గద్దెనెక్కండీ

(భోజరాజు విశేఖరి సాయంతో సింహాసనం ఎక్కుతాడు. వెంటనే బొమ్మలు అతణ్ని కిందికి దొర్లించి సింహాసనంతో పైకి ఎగురుతయ్. విశేఖరి వాటి కాళ్లను పట్టుకుని పైకి వెడతాడు. బొమ్మల కాళ్లు ఊడి విశేఖరికిందికి కూలిపోతూ ఉంటాడు)

* * *

విశ్వరూపం విశేఖరి నిద్ర లేచాడు.

★


## రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి. మా ఆయుర్వేద సుగంధ "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ. 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చుగ తెల్లబడితే 3-8-0 (మూడు ఒకసారి 9-0-0.) తలంతా తెల్లబడితే రు. 5-0-0 (మూడు ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు. 100 బహుమానం. పూర్తి విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.

**Bharat Kalyan Aushadhalaya.**
Post Bag No 6725, Calcutta. (A P)